సంపుటి :02 సంచిక :139 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 22, జూలై 2025

## కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి



- మంత్రులు పొంగులేటి, పొన్నం, కొండా, అడ్లూరి ఆదేశాలు
- వీసీ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష

05

## బీసీ రిజర్వేషన్లపై వెనకడుగు లేదు !

- న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటాం
- కులగణనే మాకు ఆధారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


05

# సూత్రధారి దళారీ !

## మానుకోట జిల్లాలో దర్జాగా దందా

- ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలే టార్గెట్
- కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా నిబంధనల అమలుపై ఆరా
- ఏదైనా లోటుపాట్లు గుర్తిస్తే అక్కడికి స్టూడెంట్ యూనియన్ నేతలు
- వార్డెన్లు, యాజమాన్యాలు కాళ్లబేరానికి వచ్చేలా ఆందోళనలు, ధర్నాలు
- వారి నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి, విద్యార్థి నేతలకు కొసరు.. వారికి అసలు

02




మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన ఓ దళారి మంచి ఉద్యోగం చేస్తుంటాడు. తాను చేస్తున్న ఉద్యోగానికి ఏడిదికోసారో, లేదా రెండేళ్లకోసారో బదిలీ తప్పని సరి. కానీ, అతడు తన పరపతిని వినియోగించుకుంటూ జిల్లా కేంద్రం నుంచి ఎక్కడికీ కదలడు. జిల్లాకేంద్రంతోపాటు చుట్టుపక్కల మండలాల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లను టార్గెట్ చేస్తాడు. అక్కడి లోటుపాట్లను గుర్తించి.. స్టూడెంట్ లీడర్లను ఉసిగొల్పుతాడు. ఆందోళనలు, ధర్నాలతో ఉక్కిరి బిక్కిరై విసిగి వేసారిన వార్డెన్లు, యాజమాన్యాలు చివరికి కాళ్ల బేరానికి వచ్చేవరకు దళారీ ప్లాన్ చేస్తాడు. తర్వాత దళారీ సదరు యాజమాన్యాల వద్దకు వెళ్లి ‘ ఆ విద్యార్థి సంఘాల వాళ్లు మనవాళ్లే.. నేను చూసుకుంటా. అంతా సద్దుమణుగుతుంది. నాకు ఒక రూ.50 వేలు ఇవ్వండి. నేను సెట్ చేస్తా అంటాడు. మాట్లాడుకున్నంత డబ్బు తీసుకున్న దళారీ.. తర్వాత స్టూడెంట్ నేతలందరికీ ఒక రూ.10 వేలు విసిరేస్తాడు. మిగతా రూ.40 వేలు తాను దోచుకుంటాడు. ఇలా సాగుతుంది దళారీ దందా! ఇది ఒక్క జిల్లాకేంద్రంలో జరిగే దందానే.. జిల్లావ్యాప్తంగా ఎంతో మంది దళారీలు పరాన్నజీవుల్లా హాస్టళ్లపై పడి డబ్బు దండుకుంటున్నారు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

**మాఫియా ఫియర్ 3**

# నలుగురు పిల్లలను వదిలి ప్రియుడితో వివాహిత!

- గ్రామపెద్దల సమక్షంలో నిర్ణయం
- తన భార్య తనకు కావాలంటున్న భర్త
- పోలీసులను ఆశ్రయించి వేడుకోలు
- తాను నచ్చకున్నా ఫర్వాలేదని, పిల్లలు తల్లి లేని పిల్లలవుతారని కన్నీటి పర్యంతం
- హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో వెలుగు చూసిన ఘటన

02

ఆమెకు వివాహమై ఎనిమిదేళ్లు. నలుగురు పిల్లల తల్లి.. వారిలో ఇద్దరు ఆడబిడ్డలు, ఇద్దరు మగబిడ్డలు. భర్త సాధారణ రైతు.. అయినప్పటికీ.. కాయకష్టం చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కానీ, ఒక వివాహేతర సంబంధం.. ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. వివాహిత కొన్ని నెలల నుంచి ఓ వ్యక్తితో అక్రమ సంబంధం నెరపుతున్నది. మూడు నెలల క్రితం ప్రియుడితో కలిసి పారిపోయింది. అయినప్పటికీ.. భర్త వెతుకులాడి మళ్లీ భార్యను తిరిగి తెచ్చుకుని ఏలుకున్నాడు. తాజాగా ఆమె తాను భర్తతో కాపురం చేయలేనని, ప్రియుడితోనే వెళ్తానని పెద్దలను కోరింది. చివరకు పెద్దలు కూడా చేసేదేం లేక.. ఆమెను ప్రియుడి వెంట పంపించారు. కానీ, నలుగురు పిల్లలు మాత్రం తల్లిలేని పిల్లలయ్యారు. తన భార్య తనకు కావాలని భర్త లబోదిబోమంటున్నాడు. ఈ ఘటన మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని షోడాషపల్లి పంచాయతీ పరిధి శివారు గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది.

– అక్షరదర్బార్, హనుమకొండ



## ప్రత్యేక దృష్టి సారించండి

- ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- శానిటేషన్ అంశాల పురోగతిపై సమీక్షా సమావేశం



05

## సమన్వయంతో సక్సెస్ చేద్దాం

- రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- మామునూరు పీటీసీలో సమీక్ష సమావేశం

02



# సమన్వయంతో సక్సెస్ చేద్దాం

- రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- మామునూరు పీటీసీలో సమీక్ష సమావేశం





అక్షరదర్బార్, మామునూరు: అందరం సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామూనూర్ పీటీసీ వేదికగా త్వరలో జరిగే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందం, సభ్యులు, కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులతో సీపీ మంగళవారం మామూనూర్ పీటీసీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు, పోలీస్ అధికారులతో కలిసి పోటీలు జరిగే పీటీసీలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు, ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో రానుండడంతో వారికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా ఈ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకు డీసీపీలు, ఏసీపీల స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడంతో పాటు, వారు నిర్వర్తించాల్సిన కార్యకలపాలపై, సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ పోటీలను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయనిర్ణేతలు, పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్దనగరమైన వరంగల్ లో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడం ఆనందంగా వుందని, ఈ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని, ఈ పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు వున్నా తన దృష్టికి తీసుకరావాలని, పోటీలకు వచ్చే వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాల్సి వుంటుందని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, షేక్ సలీమా, రాజ మహేంద్రనాయక్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ, సీఐడీ ఎస్పీ రాంరెడ్డి, కమాండెంట్ రామకృష్ణ, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావుతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, సీఐడీ, రాష్ట్ర సెక్యూరిటీ విభాగంకు చెందిన ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### నలుగురు పిల్లలను వదిలి

## ప్రియుడితో వివాహిత!

అక్షరదర్బార్, హనుమకొండ: ఆమెకు వివాహమై ఎనిమిదేళ్లు. నలుగురు పిల్లల తల్లి.. వారిలో ఇద్దరు ఆడబిడ్డలు, ఇద్దరు మగబిడ్డలు. భర్త సాధారణ రైతు.. అయినప్పటికీ.. కాయకష్టం చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కానీ, ఒక వివాహేతర సంబంధం.. ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. వివాహిత కొన్ని నెలల నుంచి ఓ వ్యక్తితో అక్రమ సంబంధం నెరపుతున్నది. మూడు నెలల క్రితం ప్రియుడితో కలిసి పారిపోయింది. అయినప్పటికీ.. భర్త వెతుకులాడి మళ్లీ భార్యను తిరిగి తెచ్చుకుని ఏలుకున్నాడు. తాజాగా ఆమె తాను భర్తతో కాపురం చేయలేనని, ప్రియుడితోనే వెళ్తానని పెద్దలను కోరింది. చివరకు పెద్దలు కూడా చేసేదేం లేక.. ఆమెను ప్రియుడి వెంట పంపించారు. కానీ, నలుగురు పిల్లలు మాత్రం తల్లిలేని పిల్లలయ్యారు. తన భార్య తనకు కావాలని భర్త లబోదిబోమంటున్నాడు. ఈ ఘటన మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని షోడాషపల్లి పంచాయతీ పరిధి శివారు గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది. భర్త, నలుగురు పిల్లలు ఉండగా, పెద్దలను ఆశ్రయించి, వారిని ఒప్పించి, ఓ వివాహిత ప్రియుడితో కలిసి వెళ్లిపోయిన ఘటన హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని షోడాషపల్లి పంచాయతీ పరిధి శివారు గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది. ఆమె భర్త పోలీసులను ఆశ్రయించి కన్నీటి పర్యంతమవుతూ తన భార్య తనకు కావాలని వేడుకుంటున్నాడు. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాము (పేరు మార్చాం) అనే వ్యక్తికి ఎనిమిదేళ్ల క్రితం జమున (పేరు మార్చాం)తో వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలిగారు. అయితే జమునకు కొంతకాలం నుంచి వేపలగడ్డ తండాకు చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. మూడు నెలల క్రితం ఆమె ప్రియుడితో కలిసి పారిపోగా, భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఇరువైపు పెద్దలు పంచాయితీ పెట్టి ఆమెను తల్లిగారి ఊరికి పంపించారు. తరువాత మళ్లీ వివాహిత ప్రియుడి మాటలు నమ్మి అతడితో వెళ్లిపోయింది. ఇటీవల ఆమె ఓ గ్రామంలో ఉన్నట్టు తెలుసుకున్న భర్త కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి వారిని చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని గొడవను ఆపి, గాయపడిన ఇద్దరినీ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పూర్తయ్యాక వివాహితను తాను ప్రియుడితోనే జీవించబోతున్నానని తెలిపింది. దీంతో గ్రామ పెద్దలు పెద్దలు ఆమెను ప్రియుడితోనే పంపించారు. ఇక భర్త చేసేదేం లేక పోలీసులను ఆశ్రయించి.. ''నన్ను కాదన్నా ఫర్వాలేదు, కానీ తల్లిని కోల్పోయిన నా పిల్లలు అనాథలవుతారు. వారికి తల్లి కావాలి'' అంటూ, తన భార్యను తిరిగి అప్పగించాలంటూ విజ్ఞప్తి చేశాడు. ఈ వ్యవహారంపై పోలీసులు స్పందించాల్సి ఉంది.



# సూత్రధారి దళారీ !



## మానుకోట జిల్లాలో దర్జాగా దందా

- ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలే టార్గెట్
- కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా నిబంధనల అమలుపై ఆరా
- ఏదైనా లోటుపాట్లు గుర్తిస్తే అక్కడికి స్టూడెంట్ యూనియన్ నేతలు
- వార్డెన్లు, యాజమాన్యాలు కాళ్లబేరానికి వచ్చేలా ఆందోళనలు, ధర్నాలు
- వారి నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి, విద్యార్థి నేతలకు కొసరు.. వారికి అసలు

మహబాబూబాద్ జిల్లాకేంద్రానికి చెందిన ఓ దళారి మంచి ఉద్యోగం చేస్తుంటాడు. తాను చేస్తున్న ఉద్యోగానికి ఏడిదికోసారో, లేదా రెండోళ్లకోసారో బదిలీ తప్పని సరి. కానీ, అతడు తన పరపతిని వినియోగించుకుంటూ జిల్లా కేంద్రం నుంచి ఎక్కడికీ కదలడు. జిల్లాకేంద్రంతోపాటు చుట్టుపక్కల మండలాల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లను టార్గెట్ చేస్తాడు. అక్కడి లోటుపాట్లను గుర్తించి.. స్టూడెంట్ లీడర్లను ఉసిగొల్పుతాడు. ఆందోళనలు, ధర్నాలతో ఉక్కిరి బిక్కిరై విసిగి వేసారిన వార్డెన్లు, యాజమాన్యాలు చివరికి కాళ్ల బేరానికి వచ్చేవరకు దళారీ ప్లాన్ చేస్తాడు. తర్వాత దళారీ సదరు యాజమాన్యాల వద్దకు వెళ్లి ' ఆ విద్యార్థి సంఘాల వాళ్లు మనవాళ్లే.. నేను చూసుకుంటా. అంతా సద్దుమణుగుతుంది. నాకు ఒక రూ.50 వేలు ఇవ్వండి. నేను సెట్ చేస్తా అంటాడు. మాట్లాడుకున్నంత డబ్బు తీసుకున్న దళారీ.. తర్వాత స్టూడెంట్ నేతలందరికీ ఒక రూ.10 వేలు విసిరేస్తాడు. మిగతా రూ.40 వేలు తాను దోచుకుంటాడు. ఇలా సాగుతుంది దళారీ దందా! ఇది ఒక్క జిల్లాకేంద్రంలో జరిగే దందానే.. జిల్లావ్యాప్తంగా ఎంతో మంది దళారీలు పరాన్నజీవుల్లా హాస్టళ్లపై పడి డబ్బు దండుకుంటున్నారు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

### చక్రం తిప్పుతున్న దళారులు

మాఫియా ఫియర్ సిరీస్‌లో పాఠకులు ఇప్పటివరకు రెండు కథనాలు చదివారు. ఏటూరునాగారం ఐటీడీఏ పరిధి మహబూబాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలపై ఆధారపడి జీవిస్తున్న పరాన్న జీవుల్లో ఇప్పటివరకు స్టూడెంట్ లీడర్లు, సంఘాల నేతలు డబ్బులు గుంజుడుకు ఎలా అలవాటు పడ్డారనేది తెలుసుకున్నాం. ఈరోజు తెలుసుకోబోయే జలగ పేరు దళారీ. పైన పేర్కొన్న స్టూడెంట్ లీడర్లు, సామాజిక వర్గాలకు చెందిన నేతలను చేరదీసే వ్యవస్థ ఇదే. పార్టీలు, సంఘాల నుంచి అవినీతి ఆరోపణలతో గెంటివేయబడిన నాయకులందరినీ ఈ దళారీ వ్యవస్థ చేరదీస్తుంది. అది ఎలాగో చూద్దాం..

### హాస్టళ్లలో లోటుపాట్లే వారికి బలం..

అప్పటికే ఆశ్రమ పాఠశాలల విజిట్ పేరుతో, విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదన్న సాకుతో వార్డెన్లు, యాజమాన్యాలను పీడించుకు తినే నేతల గురించి ఆ ప్రాంతంలో పాగా వేసిన దళారీ తెలుసుకుంటాడు. వారి ఫోన్ నంబర్లు తెలుసుకుని, వారి కాంటాక్టులోకి వెళ్తాడు. తమ్ముళ్లు.. తొందరపడకండి.. అన్ని నేను చూసుకుంటా !, నేను చెప్పినప్పుడు హాస్టళ్లను సందర్శించండి. పిల్లల తల్లి దండ్రులతో ధర్నా చేయించండి అని నచ్చచెప్తాడు. మరి మాకేంటి లాభం? అన్నారంటే.. వారికి నిజం నిలకడ మీద తెలుస్తుంది. సదరు దళారీ హాస్టళ్లు, ప్రభుత్వ బడుల్లో తాను నియమించుకున్న పర్సనల్ స్టాఫ్.. సారీ పెయిడ్ స్టాఫ్ తో ఆయా సంస్థల్లోని లోటుపాట్లు తెలుసుకుంటాడు. ఒకవేళ ఏదైనా విద్యాసంస్థలో, లేదా హాస్టల్‌లో నిబంధనలు అమలు కావడం లేదని తెలిస్తే.. సదరు మధ్యవర్తి ఇక స్టూడెంట్ లీడర్ల గ్యాంగ్‌ను రంగంలోకి దింపుతాడు. హాస్టల్ విజిట్ పేరిట ఆ బ్యాచ్ ఆందోళన చేస్తారు. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులను రంగంలోకి దించుతారు. అది చూసి భయపడిన హాస్టల్ వార్డెన్, లేదా ప్రిన్సిపాల్ బెంబేలెత్తగానే.. అదిగో.. అప్పుడు రంగంలోకి దిగుతాడీ దళారీ !

### వేగుల ద్వారా సమాచారం..

దళారులు మొదటి నుంచి ప్లానింగ్‌లోనే ఉంటారు. విద్యాసంస్థలు, హాస్టళ్లకు వెళ్లినప్పుడు అక్కడి స్టాఫ్ ను దళారీ మచ్చిక చేసుకుంటాడు. వారికి పదో పరకో.. భక్షీజు విసురుతాడు. అలా ఒకటి రెండు సార్లు చేస్తు కిందిస్థాయి స్టాఫ్ దళారీకి విశ్వాసులుగా మారతారు. ఇక హాస్టళ్లు, బడుల్లో చీమ చిటుక్కుమన్నా ... సదరు స్టాఫ్ దళారీకి సమాచారం అందిస్తారు. అక్కడి లోటు పాట్లు తెలుసుకున్న దళారీ ముందు చెప్పినట్టు దందా షురూ చేస్తాడు. ఈ దళారీ అక్కడితో ఆగడు..ఎక్కడ ఎవరికి.. ఏ పోస్టింగ్ ఇవ్వాలన్నా వీరే ముఖ్యపాత్ర పోషిస్తాడు. తనకున్న పలుకుబడి, పరపతిని వినియోగించి.. కిందిస్థాయి వారికి పెద్ద నౌకరు కూడా కల్పించేలా చక్రం తిప్పుతారు. అవసరమైతే మంచి పోస్టింగ్ ఉన్నవారికి, డిమోషన్ వచ్చేలాగా కూడా పైరవీ చేస్తారు. ఇలా.. ఈ దందా చక్రం 365 రోజులూ తిరుగుతూనే ఉంటుంది. దళారీ లాభపడుతూనే ఉంటాడు. తలా తోకా లేని స్టూడెంట్‌యూనియన్లు డబ్బులు దండుకుంటూనే ఉంటాయి. అయితే.. ఇక్కడ నష్టపోయేది వార్డన్లో, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లో, స్టాఫో కాదు.. విద్యార్థులు. ఈ దళారీ వ్యవస్థ, స్టూడెంట్ యూనియన్లను మేపేందుకు వారంతా విద్యార్థులకు ప్రభుత్వం విడుదల చేసే నిధులకే గండికొడతారు. చివరకు విద్యార్థులు సరైన వసతులు అందక ఇబ్బంది పడతారు. విద్యార్థులు ఎలా నష్టపోతారనే అంశంపై రేపటి కథనం.

# విద్యాసంస్థల బంద్ కు బీఎస్ యూ మద్దతు



అక్షర దర్బార్, పరకాల : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రేపు (బుధవారం) విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బంద్ ప్రకటించడం జరిగింది. దీనికి బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏళ్లుగా విద్యార్థి సంఘాలు పోరాటాలు చేశామని తెలిపారు. ఎంత చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడడం లేదని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే విద్యారంగ సమస్యలు చాలా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ఎంపిక పత్రాలు వెంటనే అందజేయాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్

అక్షర దర్బార్, నర్సంపేట : బెస్ట్ అవైలబుల్ స్కీంలో ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ కోరారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో షెడ్యూల్ కుల గిరిజన విద్యార్థులు గత నెల క్రితం జిల్లాలోని వివిధ ప్రవేట్ పాఠశాలలో, ఒకటో తరగతి, ఐదవ తరగతి లో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయ్యారని తెలిపారు. అట్టి విద్యార్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేసి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కానీ అందుకు విరుద్ధంగా అధికారులు నేటికీ విద్యార్థులకు పత్రాలు అందజేయకపోవడంతో దారుణమన్నారు. ఎంపికైన విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపికైన షెడ్యూల్ క్యాస్ట్, గిరిజన విద్యార్థులకు ఎంపిక పత్రాలు అందజేసి వారిని ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మమత, కావ్య శ్రీ, భవిత, సుకన్య, నవ్య, తదితరులు పాల్గొన్నారు.





# ప్రాణ సంకటంగా ప్రయాణం..??

- మన్యంలో మార్గానికి మోక్షమెప్పుడు..??
- అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ ప్రాంతం..
- నరకానికి మార్గాలుగా రహదారులు..
- ఏండ్లు గడుస్తున్నా..అభివృద్ధి సున్నా..
- పట్టించుకోని పాలకులు..
- అలసత్వంలో అధికారులు..
- నరకయాతన పడుతున్న మండలవాసులు
- వెంకటాపురం టూ భద్రాచలం బంద్దైన బస్
- ఇసుక లారీలతో మరింత చిద్రమైన రహదారి..







అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ మన్యం అభివృద్ధికి నోచుకోకుండా ఇంకా ఆమడ దూరంలోనే ఉంది. ప్రజల కష్టాల కన్నీళ్లను కనీసం పట్టించుకునే నాథులే కరువయ్యారు. ప్రధాన రహదారి చిద్రమై మూడేళ్ళు కావస్తున్నా కనీసం పట్టించుకునే వారే లేరు. రోడ్డంతా అడుడగునా గుంతలతో నరకానికి మార్గాలుగా దర్శనమిస్తుంది. ప్రజల కష్టాలు కన్నీళ్లు తీరుస్తామని ప్రమాణాలు చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలక వర్గాలు సైతం కనీసం మన్యంలో మార్గానికి చొరవ చూపక పోవడంపై మండల వాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభివృద్ధిని కాంక్షించే అధికారులు సైతం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారు. కనీసం అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి పోవాలన్నా చిద్రమైన రహదారితో ప్రజలు చితికి పోతున్నారు. దీనికి తోడు ఇసుక లారీల వల్ల మరింత చిద్రమై వెంకటాపురం టూ భద్రాచలం మార్గం మూసుకపోయింది. ప్రజల అవస్థలను తీర్చకుండా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం - భద్రాచలం ప్రధాన రహదారి దుస్థితిపై పలుమార్లు పలు పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ, ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అధికారులు పాలకులు చలించడంలేదంటూ బహిరంగనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురానికి బస్సులు బంద్ అయ్యి నెల కావస్తున్నప్పటికీ బస్సులను పునరుద్ధరించే నాథుడే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాజేడు, వెంకటాపురం ప్రజలు భద్రాచలంతో పూర్వం నుంచి ఎన్నో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఏదైనా అనారోగ్యానికి గురై ఆసుపత్రికి పోవాలన్నా, భద్రాచలం పట్టణాన్ని సందర్శిస్తారు. కాగా గత నెల రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ అవ్వడంతో అనారోగ్యానికి గురైన బాధితులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ఒక పక్క రోడ్డు చిద్రమై ప్రయాణమే ప్రాణ సంకటంగా ఉంటే, మరో ప్రక్క ఇసుక లారీలు ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రోడ్ల పైనే నిలిపివేసి రాకపోకలకు అడ్డుగా నిలుస్తూ అనునిత్యం ట్రాఫిక్ జామును సృష్టిస్తూ ద్విచక్ర వాహన దారులకు, ప్రైవేట్ వాహనాలను నడిపే వారికి చుక్కలు చూపిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు యకన్నగూడెం గ్రామ శివారులోని బ్రిడ్జి కూలిపోయి మూడు నాలుగు నెలలు కావస్తున్నా నేటి వరకు వేగవంతం చేసి అందుబాటులోకి తేకుండా ఆ బ్రిడ్జి నిర్మాణ పనులను తూతూ మంత్ర చర్యలతో కాలయాపన చేస్తుండడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బ్రిడ్జి కింద నుంచి నామమాత్రపు రహదారి నిర్మించడం వల్ల చిన్నపాటి తేలికపాటి వర్షానికి ఇసుక లారీలతో పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి మొత్తానికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దానికి తోడు బ్రిడ్జి నిర్మాణపనులను పూర్తిగా చేపట్టకుండా సగానికే స్లాబ్ వేసి ఇంకా సగం బ్రిడ్జి వేయకపోవడం వల్ల నిత్యం తిరిగే ఇసుక లారీల వల్ల ఎప్పటికైనా ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయంటూ పలువురు వాపోతున్నారు.వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను సగం కాకుండా మొత్తం కొత్తగా నిర్మాణం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే సంబంధిత రోడ్డు రవాణా శాఖ అధికారులు, పాలకవర్గాలు ప్రజల కష్టాలపై దృష్టి సారించి మార్గాన్ని త్వరిత గతిన పునరుద్ధరించాలని, అలాగే బస్సులను పునరుద్ధరించాలని పత్రిక ముఖ్యంగా కోరుకుంటున్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

## - నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలకేంద్రంతో పాటు ధర్మారం వరకు గల రోడ్డు అభివృద్ధి, గొల్లపల్లి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసి పూర్తిచేసిన సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నడికూడ తాజా, మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి గొల్లపల్లి రోడ్డు డౌన్ బ్రిడ్జి లేక ప్రజలు రాకపోకలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ప్రజల సౌలభ్యం కోసం రోడ్డు నిర్మాణం మండలానికి రాకపోకల కోసం పులిగిల్ల నుండి ధర్మారం వరకు పీయంజీఎస్ వై నిధుల నుండి నాలుగు కోట్ల 90 లక్షల రూపాయల బడ్జెట్ తో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ గొల్లపల్లి రోడ్డు డౌన్ బ్రిడ్జి రాకపోకలకు ఆటంకం కలిగించడంతో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పీయంజీ ఎస్ వై 2 కోట్ల 30 లక్షలతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి గ్రామ ప్రజల తరఫున బీఆర్ఎస్ పక్షాన అభినందనలు తెలిపారు.

# ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు



అక్షర దర్బార్, మల్హర్ : ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన విరమనేని సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కాటారంలోని వివేకానంద స్కూల్లో ఈ ఎన్నికలు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నడిపెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు, ఉపాధ్యక్షులుగా బొడేటి మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్యదర్శిగా కుదుడుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్మా నాయకులు అదెపు శ్యాం, ముక్కెర రవీందర్, బిల్ల రవి, కోదం సంజీవరెడ్డి, అబ్బా కేశవరెడ్డి, డానియల్ రాజు తోపాటు పలు పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 27న భూపాలపల్లికి కేటీఆర్..

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఈనెల 27న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి తో పాటు మొగుళ్లపల్లి కి రానున్నట్లు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువగా సేద్యం చేసే జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతులకు ఎరువులు అందుబాటులో లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27వ తేదీన భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం, ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కీ.శే కొడారి కోమురయ్య విగ్రహ ఆవిష్కరణ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు జిల్లాల్లో ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు చేయకపోవడంతో కొన్ని వేల క్యూసెక్కుల నీళ్లు సముద్ర గర్భంలో కలిసి పోతున్నాయని, రైతుల క్షేమం కోసం ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘ గ్రూపులకు వడ్డీ రాయితీ జమ

## ఏపీఎం రవి వర్మ




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ప్రభుత్వం మహిళా సమైక్య సంఘాలను ప్రోత్సహిస్తూ బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు శ్రీనిధి రుణాలను చెల్లిస్తూ వారిని ఆర్థికంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా మహిళా సమైక్య సంఘాల గ్రూపులు రుణాలు తీసుకొని నెలవారీ చెల్లింపులు సక్రమంగా చెల్లించిన వారికి పావలా వడ్డీ తిరిగి వారి ఎకౌంట్లో జమ చేసింది అని మొగుళ్లపల్లి ఏపీఎం రవివర్మ తెలిపారు. తాజాగా భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఎనిమిది వందల సమైక్య సంఘాలకు 640 సంఘాలు సక్రమంగా వాయిదా పద్ధతిలో రుణం చెల్లిస్తున్న మహిళా సంఘాలకు 24 లక్షల రూపాయల వడ్డీ రాయితీని జమ చేసింది అని ఏపీఎం రవి వర్మ పేర్కొన్నారు.

# శాస్త్రవేత్తలతో ఒకరోజు..కార్యక్రమానికి జూకల్లు విద్యార్థులు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం, జూకల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఒకరోజు శాస్త్రజ్ఞులుగా ఉండేందుకు ఎంపికయ్యారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం – 119వ సంచిక (ఫిబ్రవరి 2025) లో చేసిన సూచనల మేరకు, పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ దృష్టికోణాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'జిజ్ఞాస' అనే ప్రాధాన్యత గల కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆన్‌లైన్ పరీక్షల ద్వారా దేశవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా శాస్త్ర సంబంధిత అంశాలపై చర్చించే అరుదైన అవకాశం కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో, చిట్యాల మండలంలోని జూకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎంపిక కావడం మండలానికే గర్వకారణమైంది. ఎంపికైన ఇంద్రపాల శైలేంద్రనాథ్, మామునూరి నిశాంత్, జంపుల సౌమిత్, కౌటం అభిలాష్ అనే నలుగురు విద్యార్థులు ఈ నెల 24 న కర్ణాటక రాష్ట్రం, మైసూరు నగరంలోని సీఎస్ఐ ఆర్ –సీఎఫ్టీఆర్ఐ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ – సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) కేంద్రంలో నిర్వహించనున్న శాస్త్రవేత్తలతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొనడానికి బయలు దేరి వెళ్లారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగని కృష్ణ తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో వీరు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.

# టెట్–2025 ఫలితాలు విడుదల

## 90 వేల మందిలో 33.98 శాతానికి మాత్రమే అర్హత

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో ఈ ఏడాది నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)–2025 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 90,205 మంది హాజరయ్యారు. అయితే, కేవలం 30,649 మంది (33.98 శాతం) మాత్రమే అర్హత సాధించడం గమనార్హం. జూన్ 18 నుంచి 30 వరకు 16 సెషన్లలో, 7 భాషల్లో ఈ పరీక్షలు నిర్వహించామని అధికారులు వెల్లడించారు. పేపర్–1కు 47,224 మంది హాజరుకాగా, అందులో 29,043 మంది (61.5 శాతం) అర్హత సాధించారు. పేపర్–2 గణితం–సైన్స్ విభాగానికి 48,998 మంది హాజరై, 17,574 మంది ఉత్తీర్ణులయ్యారు. పేపర్–2 సోషల్ సైన్స్‌కు 41,207 మంది హాజరై, 13,075 మంది అర్హత పొందారు. విద్యార్థులు తమ ఫలితాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.



## కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనకం తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు అల్లం రవీందర్ తో కలిసి పలువురు నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో జమ చేసిన రూ.26 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. తిరుపతి మృతి బీ ఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. అనంతరం నాయకులంతా కలిసి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్, బైరం భద్రయ్య, పాండ్రాల వీరస్వామి పాల్గొన్నారు.

# యూరియా సరిపడ స్టాక్ ఉంది..ఆందోళన వద్దు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

అక్షర దర్బార్, నల్లబెల్లి : జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా,



మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా,11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందించామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డీఏవో అనురాధ, డీసీఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి, ఏవో రాజిత తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలి..

### - కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులను అవమానకరంగా మాట్లాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన అక్షర దర్బార్ తో మాట్లాడుతూ ఆదివారం మంత్రుల రాక సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టులను ఉద్దేశించి ఏం రాస్తారో రాసుకోండి అని ఏం పీకలేరని మాట్లాడడం దారుణం అన్నారు. జర్నలిస్టుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని వీసం భరత్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం..

## బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు గుగులోతు రవినాయక్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : గోదావరి నదిలో తెలంగాణ వాటాను కాపాడుకుందామని బీఆర్ఎస్వీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవినాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డోర్నకల్ నియోజకవర్గములోని కురవి మండలంలోని మోడల్, కస్తూర్బా జూనియర్ కాలేజ్ లలో బీఆర్ఎస్వీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బండి దీపక్ అధ్యక్షతన బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గుగులోతు రవినాయక్ పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సహకారమైన



తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200 టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జల సంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించరాదని, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ విద్యార్థి సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నూకల అనిల్, చిన్నగూడూరు మండల నాయకులు బాదావత్ సురేష్, కురవి మండల నాయకులు జక్కుల సందీప్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి కుటుంబానికి ఆర్థికసాయం..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలకేంద్రంలో ఇటీవల మరణించిన కనకం తిరుపతి కుటుంబాన్ని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తిరుపతి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని, అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే సంఘ నాయకుణ్ణి కోల్పోవడం జరిగిందని, తమ సానుభూతిని వ్యక్తం చేశారు.



# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

## జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలం జంగిలిగొండ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పై అభ్యుదయ ఆయిల్ పామ్ రైతు డీ పురుషోత్తం రెడ్డి నూతన రైతులను ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని తాను 9 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తూ 4వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 50 టన్నులు దిగుబడి పొంది 8 లక్షల పైగా ఆదాయం పొందినట్లు నూతన రైతులకు తెలిపినారు. సదరు అభ్యుదయ ఆయిల్ పామ్ రైతుకు గెలల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును చెక్కు రూపంలో అధికారులు అందించి రైతును సన్మానించారు. జినుగు మరియన్న మాట్లాడుతూ..ఆయిల్ పామ్ వలన ఎకరానికి నూనె రూపంలో రెండు వేల (2000) కిలోలు దిగుబడి వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన ఎలాంటి నష్టం జరగదన్నారు. ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం, నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యమని ప్రతి రైతు ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (ఇంచార్జి) ఏ. శ్రీనివాస్, కేవీకే. ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. క్రాంతి కుమార్, శాస్త్రవేత్తలు బి. అశ్విని, ఎల్. సుహాసిని, మండల



వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి షహీన, పంచాయతీ కార్యదర్శి నగేష్, ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి. కరుణాకర్, ఫీల్డ్ అధికారి శ్రీకాంత్, రైతులు డి. పురుషోత్తం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి

- వసూళ్లపై బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- శానిటేషన్ అంశాల పురోగతిపై సమీక్షా సమావేశం..

అక్షరదర్బార్, వరంగల్ : ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతి వార్డులో ఇద్దరు జవాన్లు మాత్రమే విధులు నిర్వహించాలని, అంతకుమించి ఎక్కువమంది జవాన్లు ఉంటే వారిని ఇతర అవసరాల కోసం వినియోగించుకోవాలని సీఎంహెచ్ ఓను ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ను నాలుగు సార్లు క్రమం తప్పకుండా వేసేలా చూడాలని, ప్రభుత్వ పారిశుద్ధ్య సిబ్బందికి బదిలీ వర్కర్ గా అవకాశం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా అచేతన స్థితిలో ఉంటే వారి కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు అధికారులు పరిశీలించి బదిలీ వర్కర్ గా అవకాశం కల్పిస్తారని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. కార్యక్రమం లో సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, ఎంహెచ్ ఓ డా రాజేష్, సానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్ తో పాటు సానిటరీ ఇన్ స్పెక్టర్ లు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



అక్షర దర్బార్, మహబూబాబాద్ : ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది, ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (24) మందికి రూ.82. 40 లక్షలు, షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సి) 02 మందికి రూ.7.28 లక్షలు, మొత్తం 89.67- లక్షల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (26) మంది ఎస్సీ, ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (12) యూనిట్లుకి, 24.29. కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ మరిపెడ, తొర్రూరు మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు.

ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని, యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు. తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఆర్ మధుసూదన రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి, ఈడి శ్రీనివాస్ రావు, ఆర్టీవో జైపాల్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, సుభాష్ , సాయిరామ్, మహేష్, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై వెనకడుగు వేసేదే లేదు..!

- న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటాం
- కులగణనే మాకు ఆధారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వచ్చినా వెనక్కి తగ్గేది లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్లోని సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ''కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది సమాజంలో సమానతకు తీసుకునే గౌరవప్రదమైన అడుగు'' అని వ్యాఖ్యానించారు. కేంద్రంపై విమర్శలు గుప్పించిన భట్టి, ''ప్రధాని మోదీ కులగణన అవసరం లేదని మొదట చెప్పారు. కానీ తెలంగాణ ప్రభుత్వ దృక్పథం, రాహుల్ గాంధీ ఒత్తిడితో కేంద్రం చివరికి కులగణనకు ఒప్పుకుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉంది. గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆర్డినెన్స్ ద్వారా అమల్లోకి తేవడానికి సిద్ధంగా ఉన్నాం'' అని పేర్కొన్నారు. ''పార్లమెంట్లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు అక్కడ కూడా అదే స్థాయిలో మద్దతు ఇవ్వాలి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు బీసీలను తక్కువ చేసి చూస్తున్నట్లున్నారు. ఆయన పంపిన నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు'' అంటూ ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ''కులగణనను పారదర్శకంగా, శాస్త్రీయంగా నిర్వహించాం. బీఆర్ ఎస్ ప్రజలను మభ్యపెట్టింది. కేంద్రం కూడా చివరకు తెలంగాణను



చూసే కులగణన ప్రకటన చేసింది.'' అని గుర్తు చేశారు.

# కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

- మంత్రులు పొంగులేటి, పొన్నం, కొండా, అడ్లూరి ఆదేశాలు
- వీసీ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష

అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా





తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సచి వాలయం నుంచి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎఫ్ ఓ అనూస్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పీ సిఈఓ రామ్ రెడ్డి, డిఆర్ డిఓ కౌసల్యాదేవి, వరంగల్, నర్సంపేట ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంక్షేమ హాస్టల్స్ ఆర్ సీఓలు, సంక్షేమ శాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# నానో యూరియాపై అవగాహన కల్పించాలి

అక్షరదర్బార్, భూపాలపల్లి : పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జీఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు.